


సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి



గురువారం 29 జనవరి 2026 6 పేజీలు


### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను

# సందర్శించిన కలెక్టర్

## - ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని కంటేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు, టీటీడీ కల్యాణ మండపంలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు,(మిగతా 2లో)



### నామినేషన్ ప్రక్రియను

# సమర్ధవంతంగా నిర్వహించాలి

## - సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్?లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 (మిగతా 2లో)





### మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ సెంటర్‌ను పరిశీలించిన

# పోలీస్ కమిషనర్

## - నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు

**సూర్య ఇందూర్**

నిజామాబాదు జిల్లా లోని మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపల్ ఎన్నికలు 2026 లో భాగంగా నేడు నిజామాబాదు డివిజన్ లోని టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని ఋణ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రం ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రంను పరిశీలించి , నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని , పోలీస్ సిబ్బందికి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని, అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ని పాటించాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాదు ఎ.సి.పి బి. ప్రకాష్ , టౌన్ 4 ఎస్.హెచ్.ఓ సతీష్ కుమార్, ఆర్.ఓ వెంకటేష్ , ఏ.ఆర్.ఓ రమేష్ గౌడ్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన

# హెచ్.ఎం సస్పెన్షన్

**సూర్య ఇందూర్**

ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన ఆర్మూర్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డి సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్మూర్ లోని 4, 5, 6 వార్డుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ)గా హెచ్.ఎం వనజా రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఎన్నికల విధులకు గైర్హాజర్ అయ్యారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి వచ్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు హెచ్.ఎం వనజా రెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు.



# బాధితుల ఇంటి వద్దే దరఖాస్తు స్వీకరణ,ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కామారెడ్డి పోలీసులు

## - 'విక్టిమ్/సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్' విధానాన్ని సమర్థవంతంగా అమలు..

## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన, బాధిత కేంద్రిత సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'విక్టిమ్/సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్ విధానం'ను కామారెడ్డి జిల్లా పోలీసులు సమర్థవం తంగా అమలు చేస్తున్నారు. ఈ విధానం కింద ప్రత్యేక పరిస్థితుల్లో (మిగతా 2లో)



# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని సూచించారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డు కు చెందిన ఓటరు అయి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరు కూడా ఎలాంటి అపోహలు, సందేహాలకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులు ఉన్నారు.

## మాదాపూర్ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**- కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జక్రాన్ పల్లి మండలం మాదాపూర్ గ్రామా సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలోని గుపన్ పల్లి బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో సర్పంచ్ సుజాత ప్రశాంత్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.తాజాగా జరిగిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన సుజాత ప్రశాంత్ పాటు వారి వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నమ్మకాన్ని కలిగించాయని కాంగ్రెస్?లో చేరడానికి కారణమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న రెడ్డి,జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిన్న సాయరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం గ్రామానికి చెందిన కడిగె సాయిరాంకు 56 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందాన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మన్నే బాలయ్య, వార్డ్ మెంబర్లు ఎదుర్గట్ల అంజగౌడ్,ముదాం ఆంజనేయిలు,పిల్లి రుక్మమ్మ, ఎదుర్గట్ల పద్మ, వల్లకాటి రాజమణి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదురుగట్ల పెద్ద కృష్ణగౌడ్,నక్క పర్వయ్య,జంగని రాములు,సాకలి పరందాములు, అందాల గోపాల్,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి-రేపటి ప్రపంచానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యవసరం

**- ప్రిన్సిపాల్ గంగాధర్**

**సూర్య నసురుల్లాబాద్**

ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), బాన్సువాడలో బుధవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కళాశాల ఐక్యుఏసీ (IQAC), ప్లేస్మెంట్ సెల్ సమన్వయంతో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ' అంశాలపై నిర్వహించిన రెండవ బ్యాచ్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇందూరు గంగాధర్ మాట్లాడుతూ, నేటి, రేపటి ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషించనుందని, విద్యార్థులు ఈ రంగంలో పటిష్టమైన అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ వేణుగోపాల్, ప్రతినిధులు నతీష్, అనురాధ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గులాం ముస్తఫా, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ బున్ని వినయ్ కుమార్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ చిరంజీవి, అధ్యాపకులు విఠల్, టీఎస్‌కేసీ విభాగం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## బైక్ అదుపుతప్పి ఒకరు మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి గ్రామానికి చెందిన దాకా మల్లేష్,38 అనే వ్యక్తి బుధువారం రోడ్డు ప్రమాదంలో బైక్ అదుపు తప్పి మృతి చేదాడని ఎస్ఐ దీపక్ కుమార్ తెలిపారు.అయన తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.బుధువారం తెల్లవారు జామున మల్లేష్ తన ద్విచక్ర వాహనంపై ఎక్కపల్లికి వెళుతుండగా ఎక్కపల్లి సజ్జన్పల్లి వెళ్లే మార్గ మధ్యలో బైక్ అదుపు తప్పి పక్కన గల బండ రాయిని గుద్దడంతో అట్టి వ్యక్తి పక్కన ఉన్న వ్యవసాయ వరి పొలంలో పడి తీవ్ర గాయాలు అయి మృతి చెందాడని అన్నారు.అతని మృతి దేహాన్ని అస్పత్రికి పంపించి మృతిని బంధువులు దుఃఖంలో ఉన్నందున వారికి ఇబ్బందులు కలగకుండా పౌర కేంద్రీకృత విధానంలో భాగంగా అస్పత్రి ప్రాంతంలోనే మృతుని భార్య స్వప్న తో ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి ఎఫ్ఐర్ కాపీని ఇంటివద్దనే వారికి అందజేశామన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి.. రైతు ఆవేదన

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట శివారు బోడిగుట్ట వద్ద బుధవారం విద్యుత్ ఘాతంతో ఓ ఎద్దు మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో సుమారు 92 వేల విలువైన ఎద్దు మరణించిందని యజమాని భుక్యా పంతులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు. దీనిపై సర్పంచ్ సంతోష్ నాయక్ స్పందిస్తూ.. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధిత రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.



## అండర్ 19లో వాలీబాల్‌లో ఫస్ట్ ప్రైస్ సాధించిన అన్న సాగర్ గ్రామస్తులు

**సూర్య ఎల్లారెడ్డి**

సీఎం కప్ వాలీబాల్ పోటీలు బుధవారం మాచాపూర్ లో పోటీలు నిర్వహించగా ఎల్లారెడ్డి మండలం లోని అన్న సాగర్ గ్రామస్తులు సీఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొనగా అన్న సాగర్ గ్రామస్తులు మొదటి బహుమతి అండర్ 19 లో మొదటి బహుమతి గెలుపొంది నట్లు గ్రామస్తులు తెలిపారు గెలుపొందిన వారికి సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోరుగంటినాగరాజు సెక్రెటరీ కరోబార్ మరియు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్‌లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్?లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మున్సిపల్ వార్డు సభ్యుడు ాజ ాా దీజ అభ్యర్థులు 1,250, ఇతరులు 2,500 ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల ఇంటి వద్దే దరఖాస్తు స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కామారెడ్డి పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న బాధితుల వద్దకే వెళ్లి ఇంటి వద్దే దరఖాస్తు స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతోంది. ఈ విధానములో బాగముగానే బుధవారం రోజున జిల్లాలో చోటు చేసుకున్న పలు ఘటనల్లో పోలీసులు సకాలంలో స్పందించి బాధితుల వద్దే ఫిర్యాదు స్వీకరించి 3 కేసులు కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అభినందన ఈ సందర్భంగా గాంధారి ఎస్సై ఆంజనేయులు, దోమకొండ ఎస్సై ప్రభాకర్, లింగంపేట ఎస్సై దీపక్ కుమార్, సిబ్బందిని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అభినందించారు. ఈ విధానం కింద మహిళలు, చిన్నారులు, వృద్ధులు తదితర బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే దరఖాస్తు ఇచ్చే అవకాశం తద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుందని ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, చైన్ స్నాచింగ్, రాబరీ, డెకాయిటీ, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ సేవలు అమలులో ఉంటాయని తెలిపారు. బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తి పరమైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య రెంజల్**



మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఫైనల్ ఇన్స్పెక్షన్ టీం అధికారులు తనిఖీ చేశారు. బుధవారం కస్తూర్బా బాలికల విద్యాలయం లోని రికార్డులను మరియు పాఠశాల తరగతుల విద్యా బోధన పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య బోధన మరియు భోజన వివరాలపై విద్యార్థులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్షన్ టీం అధికారులు మధుసూదన్, పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల, ఉపాధ్యాయులు శిల్పా, స్వప్న తదితరులు ఉన్నారు.

## మోతేలో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో బుధువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించినట్లు పశు వైద్యాధికారి ఆనజోనస్ తెలిపారు. గ్రామంలోని పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 88 ఆవులకు గర్భకోచ వ్యాధి చికిత్సలు,50 బర్రెలకు 12 ఆవులకు గర్భధారణ చికిత్సలు చేయడం జరిగిందన్నారు. 45 దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. 28 పశువులకు సాధారణ చికిత్సలు చేసామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వజీర్ సుజాత అశోక్ రావు,నాగిరెడ్డిపేట్ వైద్యుడు రవికుమార్,మండల వైద్యుడు రమేష్,పాల్వంచ వైద్యురాలు హేమశ్రీ,ఉప సర్పంచ్ రవి,గోపాల మిత్రలు మల్లేష్, పరంధాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఏఐటీయూ సి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ. అనుబంధ సంఘం. కామారెడ్డి బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కార్యాలయం ముందు బుధవారం రోజున జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కామారెడ్డి జిల్లాఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు .ఎల్. దశరథ్ జండా ఆవిష్కరించి అనంతరం బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యాలయము ప్రారంభానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు. ఆది రంగారెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి. అయ్యవారి లక్ష్మణ్ ముఖ్యఅతిథు లుగా వచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు. ఆది రంగారెడ్డి అయ్యవారి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలు జీఎస్టీ పేరుతో



మరియు క్యాన్సర్ గుర్తు కేంద్ర ప్రభుత్వం పెంచడం వల్ల బీడీ యజమాన్యాలు పరిశ్రమలు పని దినాలు తగ్గించడం జరిగిందని కార్మికుల పొట్టగొట్టే లా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకురావడం జరుగుతుందని అదేవిధంగా బీడీ పరిశ్రమపై ఆధారపడిన కార్మికులను వీధిన పడే విధానాలు తీసుకువస్తున్నారని ఆయన అన్నారు. నెలలో పది రోజులు పదిహేను రోజులు బీడీ పరిశ్రమలు పనిచేస్తున్నాయని కార్మికుల కనీసం పెరిగిన ధరలకు పెంచిన రేట్లు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ కూడా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా కార్మికులకు సరిపడు ఆకు తంబాకు కంపెనీలు ఇవ్వడం లేదని అదే విధంగా కార్మికుల వద్ద నెలకు 1000 బీడీలు తీసుకోవడం జరుగుతుందని పిఎఫ్ లేకుండా నాన్ పిఎఫ్ తో కార్మికులతో పని చేయిస్తున్నారని శేఖర్లకు బట్టి పనిచేసే కార్మికులకు తగిన రేట్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మెలో బీడీ కార్మికులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా. ఏఐటీయూసీ జిల్లా. గౌరవ అధ్యక్షులు. ఎల్ దశరథ్ . ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు. కామారెడ్డి బీడీ వర్కర్స్ రామారెడ్డి .ఫెడరేషన్ జిల్లా కన్వీనర్. అనుముల గంగాధర్ లక్ష్మి రాజు అయాజ్ నాగేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పేద ప్రజలు, రైతులు, నిరుద్యోగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం కుప్రి యల్ లో ప్రధానమంత్రి సురక్ష, జీవన జ్యోతి బీమా యోజన, హటల్ పెన్షన్ యోజన, నగదు రహిత లావాదేవీలు, సైబర్ మోసగాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడంలో తమ సిబ్బంది ఎల్లవేళలా ముందుంటుందన్నారు. వినియోగదారులు నేరుగా బ్యాంక్ సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల జాతి బృందం, ఫీల్డ్ ఆఫీసర్ రాజగోపాల్, శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ జంగంగారి రాజమణి, ఉపసర్పంచ్ అన్వేష్ గౌడ్, బ్యాంకు మిత్ర ఏ. తాటిపల్లి భూపాల్ రెడ్డి, గ్రామ సంఘాల వివోఏలు, డ్వాక్రా సంఘం మహిళలు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు అవగాహన సదస్సు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల స్థాయి సమావేశం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్న లబ్ధిదారులతో బుధవారం ప్రత్యేక అధికారి అపర్ణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేసవి కాల తాగునీటి సరఫరాపై సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, శుక్రవారం వాటరింగ్ డే--డ్రై డే అమలు, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై చర్చించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కింద 200 మంది కూలీలను పని చేయించే అంశం, నర్సరీల ఏర్పాటు విషయా లను సమీక్షించారు. అలాగే ఈ నెల 29, 30 జెడ్పిహెచ్ఎస్ (బి) రాజం పేటలో నిర్వహిం చనున్న మండల స్థాయి సీఎం కప్--2025 క్రీడల ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డిప్యూటీ ఈఈ, ఏఈలు, మిషన్ భగీరథ అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరిన కామారెడ్డి జిల్లా విద్యార్థులు జెండాఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి 30వరకు శ్రీహరికోట లో ఇస్రో సందర్శనకు 50 మంది విద్యార్థినులు,30 మంది ఉపాధ్యాయు లకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వడం జరిగింది.గత నెలలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి, విద్యార్థినులను ఎంపిక చేయడం జరిగింది. ఇస్రో టూర్ ను బుధవారం అనగా తేదీ 28న సాయత్రం 4 గంటలకు జాయింట్ కలెక్టర్ విక్టర్ జెండా ఊపి విహార యాత్ర ను పంపడం జరిగింది.ఈ విహార యాత్ర ఇస్రో సందర్శన ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందును అని విహార యాత్ర ఇంచార్జీ జిల్లా సైన్స్ అధికారి సిద్దిరాం రెడ్డి తెలిపారు.కలెక్టర్ ప్రత్యేక చొరవ తో మన జిల్లా నుండి ఇలా విహార యాత్రకి తీసుకెళ్లడం , జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అదృష్టం అని జిల్లా విద్యా అధికారి రాజు పేర్కొనడం జరిగింది.ఈ విహార యాత్రలో ఇస్రో మరియు విజయవాడ లో సైన్స్ మ్యూజియం ను తిలకిస్తారని వారు తెలిపారు.

## సాందీపని కళాశాలలో ఎంప్లాయిమెంట్ కార్డుల పంపిణీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఈ రోజు సాందీపని డిగ్రీ కళాశాలలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఆద్వర్యంలో సుమారు 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎంప్లాయిమెంట్ ఐడెంటిటీ కార్డు లను అందజేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వీ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎంప్లాయ్మెంట్ కార్డు యొక్క ప్రాధాన్యాన్ని వివరిస్తూ, అందరూ ఎంప్లాయిమెంట్ ఐడెంటిటీ కార్డు కలిగి ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా మాట్లాడుతూ ఎంప్లాయిమెంట్ కార్డు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ డేటా ఆపరేటర్ ఆనంద్ ఉపన్యాసకులు ప్రభాకర్, ఆంజనేయులు,సురేష్,శంకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జంతువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



జంతువుల రక్షణకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మండల పశు వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ సూచించారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా మండలంలోని తిప్పాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జంతువుల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువులను,పక్షులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే తమ పెంపుడు కుక్కలకు యాంటీ రాబిన్ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం యాదగిరి, గోపాల మిత్ర సూపర్వైజర్ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలం లో కలుపు తీసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**సూర్య బాల్కొండ**



తెలంగాణ మోడల్ స్కూల్ బాల్కొండ లోని 9 వ తరగతి విధ్యార్థులు వొకేష నల్ ఎడ్యుకేషన్ (అగ్రికల్చర్) లో భాగంగా పొలం లో కలుపు తీయిం చారు అదే విధంగా పొలం లో వచ్చే రోగాలు మరియు కలుపు నివారణల గురించి పిల్లలకు వొకేషనల్ ట్రైనర్ ఆశం ప్రేక్షణ వివరించి చెప్పినారు పిల్లలతో పాటు వారికి కలుపు ఎలా తియ్యాలో నేర్పించారు, ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయురాలు కౌముది,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, మండలంలోని భాగిర్తి పల్లి గ్రామ సర్పంచ్ గంగయ్యగారి నర్సింలు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి పనులను ఆయన పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను బట్టి లబ్ధిదారులకు వారి ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లహరి, ఉప సర్పంచ్ వడ్ల స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌజన్య, లబ్ధిదారులు ఉన్నారు

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఘనంగా సీఎం కప్ ప్రారంభం**

**సూర్య- బిక్కనూర్**




ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలు అన్ని రంగాలలో రాణించాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను గ్రామ స్థాయి నుండి ఒలింపిక్ స్థాయికి తీసుకెళ్లేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలంటే క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజ గంగారెడ్డి,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకటేష్, సర్పంచ్ బల్యాల రేఖ, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్, ఇతర గ్రామాల సర్పంచులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జోరుగా ప్రచారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి నిట్టు వినోద భాయ్ వెంకట్రావు ఇంటింటా ప్రచారం లో దూసుకు పోతున్నారు. ప్రతి ఇంటిలో ఆప్యాయంగా పలకరించి రాబోయే రోజులలో మీ యొక్క సమస్యల తో పాటు వార్డు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని 35 వ వార్డు అభ్యర్థి వినోద బాయ్ తెలిపారు. కౌన్సిలర్ భర్త వెంకట్రావు మాట్లాడుతూ మాపై నమ్మకం తో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నయీమ్ భాయ్ సహకారంతో 35వ వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. దాదాపు 25 సంవత్సరాల నుండి రాజకీయంలో ఉన్నటువంటి మా కుటుంబం ప్రజల యొక్క కష్టసుఖాలు మాకు తెలుసు కావున 35వ వార్డును కామారెడ్డిలో ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని ఎవరికి ఏ సమస్య వచ్చినా మేము వెంటనే స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గల్లీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వ్యాధుల పట్ల పాడి రైతులు నిర్లక్ష్యం చేయవద్దు

**సూర్య- బిక్కనూర్**

పశువులలో సోకే వ్యాధుల పట్ల పాడి రైతులు నిర్లక్ష్యం చేయవద్దని, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ దేవేందర్ సూచించారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధితో బాధపడుతున్న పశువులకు చికిత్సలు నిర్వహించి మందులు అందజేశారు.150 పశువులకు చికిత్సలు అందించినట్లు వైద్యుడు దేవేందర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు రామచందర్, రాంప్రసాద్, గోపాలమిత్రాలు కృష్ణ, సురేష్, మహేష్, మోహిన్, భరత్, పాలకేంద్ర అధ్యక్షుడు సాయి రెడ్డి, సెక్రటరీ భాస్కర్, పాడి రైతులు పాల్గొన్నారు



# బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన

## - బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన - జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పూర్తి జాగ్రత్తతో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం బాన్సువాడ మండలంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర అన్ని ప్రక్రియలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను



క్షుణ్ణంగా పరిశీలించి, రోజువారీగా వెంటనే టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామి నేషన్ పత్రాలను సక్రమంగా దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుబడి పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని తెలిపారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డుకు చెందిన ఓటర్లై ఉండాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాల పరిశీలన కోసం అవసరమైన సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించబడతాయని, ఎవరూ కూడా ఎలాంటి అపోహలు లేదా సందేహాలకు గురికావద్దని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

**సూర్య ఇందూరు**

బజాజ్ ఫైనాన్స్ 100 నగరాల సైబర్ భద్రతా కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్‌లో BFL అవగాహన డ్రైవ్. సైబర్ మోసాల రకాలు, ఆర్థిక భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పౌరులకు అవగాహన. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (BFL) భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (NBFC) మరియు బజాజ్ ఫిన్సర్వ్ గ్రూప్‌లో భాగమైన సంస్థ నిజామాబాద్‌లో 'నాక్ అవుట్ డిజిటల్ ఫ్రాడ్' పేరుతో సైబర్ మోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. డిజిటల్ వినియోగదారులను పెరుగుతున్న సైబర్ ముప్పులు మరియు తమ ఆర్థిక వ్యవహారాలను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఖలీల్ వాడి లోని SSR డిగ్రీ & పీజీ కాలేజ్ లో




నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై ఘనత వహించారు. నిజామాబాద్ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ మొకీద్ పాషా, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బసవరాయ మానోహర పాల్గొన్నారు. అలాగే కళాశాల చైర్మన్ ఎం.మంయ్య గౌడ్‌తో పాటు అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలియని లింక్‌లపై క్లిక్ చేయకండి, అపరిచితులతో ఫ్యాలను పంచుకోకండి. మీరు ఏదైనా ఆన్‌లైన్ మోసానికి గురైతే, ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం చాలా ముఖ్యం. నాక్ అవుట్ డిజిటల్ ఫ్రాడ్ కార్యక్రమం వ్యక్తిగత మరియు సున్నితమైన సమాచారాన్ని ఎలా రక్షించుకోవాలో సైబర్ వినియోగదారులకు విలువైన సూచనలు అందిస్తుంది. ఇందులో OTP\T, పిన్ నంబర్లు పంచుకోకపోవడం, అనుమానాస్పద ఈమెయిల్స్, ఫామీలు, లింకులు, QR కోడ్‌లు క్లిక్ చేయకపోవడం, తెలియని వనరుల నుంచి యాప్‌లు డౌన్‌లోడ్ చేయకపోవడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన నగరాలు మరియు పట్టణాల్లో ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, డిజిటల్ అవగాహన డ్రైవ్‌లు మరియు కమ్యూనిటీ అవుట్?రీచ్ కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి అని తెలిపారు.

# జిల్లా ఎన్నికల అధికారితో ఎలక్షన్ అబ్జర్వర్ భేటీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా నియమితులైన తెలంగాణ టెక్నాలజికల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి బుధవారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో భేటీ అయ్యారు. జనరల్ అబ్జర్వర్ కు పూలమొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్, జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు. చేసిన ఏర్పాట్ల గురించి తెలియజేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కాగా, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనరల్ అబ్జర్వర్ కు ఫిర్యాదులు, సూచనలు చేయదలచిన వారు సెల్ నెంబర్: 95533 95000 కు ఫోన్ చేయవచ్చని, మెయిల్ ఐ.డీ: mngdirector-tgts@telangana.gov.in ద్వారా కూడా తెలుపవచ్చని ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సూచిం చారు. ఈ భేటీలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నోడల్ ఆఫీసర్ ఫర్ మైక్రో అబ్జర్వర్ సునీల్ ఉన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు, ఫులాంగ్ టీటీడీ కల్యాణ మండపం, గౌతంనగర్, గోల్ హనుమాన్ వాటర్ ట్యాంక్, బడా బజార్ వాటర్ ట్యాంక్ తదితర కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్‌లను పరిశీలించారు. టీ.పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం

**సూర్య బీబీపేట**



మండల కేంద్రం లో బుధవారం నాడు నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్టించబడిన శ్రీమాతా కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండి కలుశాలతో మార్కండేయ మందిరం నుండి అమ్మవారి మందిరం వరకు సతి సమేతంగా ఊరేగింపు, తదనంతరం పుణ్యాహవచనం, గణపతి పూజ, హోమం, పూర్ణాహుతి తదుపరి తీర్థప్రసాదాలు మరియు దాదాపు 2000 మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో శ్రీ మసన్ పల్లి చంద్రకళ పెరమాశీడ్లు తన విశాల హృదయంతో శ్రీ నగేశ్వర దేవాలయంలో గల ధ్వజస్తంభమునకు ఇత్తడి తొడుగు నిర్మాణమునకు గాను 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులు మరియు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల కారణంగా చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామానికి చెందిన అవుసుల రాజేందర్ (56) కుటుంబ విషయాలపై జరిగిన గొడవల కారణంగా మనస్తాపానికి గురై బుధవారం గ్రామ శివారులోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన భార్య అవుసుల రామలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రాజంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనపై ఎస్ఐ రాజు విచారణ కొనసాగిస్తున్నారు.

# అంగన్వాడి భవనానికి ముగ్గు పోసిన గ్రామ సర్పంచ్ జలంధర్ రెడ్డి

**సూర్య ఇందూర్**

మోపాల్ మండలం తానా కుర్దు( తాడేం )గ్రామములో నూతన అంగన్వాడీ భవనానికి ముగ్గు పోసిన గ్రామ సర్పంచ్ కుచన్ పల్లి జలందరెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ముందుందు కూడా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే రామ అభివృద్ధి కోసం పాలకవర్గం మరియు గ్రామస్తులు సహకరించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ మరియు పి ఆర్ ఏ ఈ మౌనిక, పంచాయతీ కార్యదర్శి మృదుల, ఉప సర్పంచ్ కిరణ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంగిలి చిన్న గంగారెడ్డి, వార్డ్ సభ్యులు పూజ, సుజాత,రవి, గంగారం, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

## -లింగంపేట్ ఎంపీడీఓ నరేష్

**సూర్య లింగంపేట్**



రానున్న వేసవికాలానికి త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ నరేష్ అధికారులకు సూచించారు. ఆయన బుధవారం లింగంపేట్ రైతువేదికలో నూతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రతి పంచాయతీలో ఉపాధి హామీ పథకం క్రింద 150 మంది కూలీలకు పని చూపించాలన్నారు. నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీళ్లను పట్టించి నర్సరీల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అన్నారు. ప్రతి శుక్రవారం గ్రామపంచాయతీలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మలహరి, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఏఈలు, ఏపీఓ నరేందర్, టెక్నికల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల నూతన సర్పంచులు, ఉపాధిహామీ క్షేత్రస్థాయికులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ పట్టణంలోని ఎంపీడీవో, ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రాలను బుధవారం జాయింట్ కలెక్టర్ అంకిత్ పరిశీలించారు.మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా మొదటి రోజు నామినేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించి ఎంతమంది అభ్యర్థులు, ఏయే వార్డుల నుండి నామినేషన్ పత్రాలను తీసుకువెళ్లారన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. వార్డుల వారీగా వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలను తీసుకునేటప్పుడు నిబంధనలలో పేర్కొన్న అన్ని పత్రాలు ఉన్నాయా లేవా అన్న విషయాన్ని స్పష్టంగా పరిశీలించాలని ఆయన చెప్పారు.ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ పత్రాలను స్వీకరించాలని ఆయన తెలిపారు.అనంతరం హెల్ప్ డెస్క్ ను కూడా పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, భీమ్‌గల్ ఇంచార్జి సీఐ గా ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, ఎర్గట్ల, భీమ్‌గల్ ఎస్సై లు, తిరుపతి,



ప్రశాంత్, మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్,తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, మున్సిపల్ మేనేజర్ నరేందర్,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

**మొదటి రోజు నాలుగు నామినేషన్ లు దాఖలు**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మొదటి రోజు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. మొదటి రోజు ఉదయం 10.30 నిముషాలకు ప్రారంభం అయిన నామినేషన్ ప్రక్రియ సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. మొదటి రోజు బుధవారం మొత్తం 12 వార్డ్ లకు గాను నలుగురు అభ్యర్థులు వివిధ వార్డుల్లో నుండి పోటీ చేసేందుకు తమ నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. తొమ్మిదో వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా మల్లెల రాజశ్రీ ( లక్ష్మణ్ ) బీఎస్పీ నుండి తోగిటి నవీన్, టెన్త్ వార్డ్ నుండి సంటి లత ( కాంగ్రెస్ ), ఎనిమిదో వార్డ్ నుండి తుమ్మ రవీందర్ ( కాంగ్రెస్ ) లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

**పోలీసుల బందోబస్త్ ఏర్పాటు**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం ఐదు వరకు నామినేషన్ కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు ఎలాంటి వాహనాలు, అనుమతి లేని వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థి తో ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇచ్చారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు జరుగకుం డా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంచార్జి, ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, ఎర్గట్ల, భీమ్‌గల్ ఎస్సై లు ప్రశాంత్, తిరుపతి బందోబస్త్ ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదం ఇద్దరూ బస్వాపూర్ వాసుల మృతి

**సూర్య- బిక్కనూర్**





మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ముద్రకోళ్ల బాలరాజు(37) తన భార్యమంజుల(32) ఇద్దరూ పిల్లలతో కలిసి బుధవారం పాతూర్ అంగడికి వ్యాపారం నిమిత్తం ఆటోలో వెళు తుండగా, అక్కన్నపేట్ శివారులో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. అతని ఇద్దరు పిల్లలు అక్షం (14)అభిలాష్ (12) లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అదే ఆటోలో ప్రయాణిస్తున్న బస్వాపూర్ గ్రామానికి చెందిన మద్దివేని పావని (28) అనే మహిళకు తీవ్ర గాయాలు కాగా రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్వాపూర్ వాసులు ఇద్దరి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై తెలిపారు.

## 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జోరుగా ప్రచారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి నిట్టు వినోద భాయ్ వెంకట్రావు ఇంటి ంటా ప్రచారంలో దూసుకు పోతున్నారు. ప్రతి ఇంటిలో ఆప్యాయంగా పలకరించి రాబోయే రోజులలో మీ యొక్క సమస్యల తో పాటు వార్డు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని 35 వ వార్డు అభ్యర్థి వినోద బాయ్ తెలిపారు. కౌన్సిలర్ భర్త వెంకట్రావు మాట్లాడుతూ మాపై నమ్మకం తో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నయీమ్ భాయ్ సహకారంతో 35వ వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. దాదాపు 25 సంవత్సరాల నుండి రాజకీయంలో ఉన్నటువంటి మా కుటుంబం ప్రజల యొక్క కష్టసుఖాలు మాకు తెలుసు కావున 35వ వార్డును కామారెడ్డిలో ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని ఎవరికి ఏ సమస్య వచ్చినా మేము వెంటనే స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గల్లీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు అవగాహన సదస్సు

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల స్థాయి సమావే శం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్ట నున్న లబ్ధిదారులతో బుధవారం ప్రత్యేక అధికారి అపర్ణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేసవి కాల తాగునీటి సరఫరాపై సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, శుక్రవారం వాటరింగ్ డే--డ్రై డే అమలు, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై చర్చించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కింద 200 మంది కూలీలను పని చేయించే అంశం, నర్సరీల ఏర్పాటు విషయా లను సమీక్షించారు.

## కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన రాష్ట్ర పరిశీలకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో ఉన్న బాలికల,బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశాలకు బుధువారం రాష్ట్ర పరిశీలకులు హాజరైనారని మండల విద్యాశాఖ అధికారి షౌకత్ అలీ తెలిపారు.ఈ సందర్బంగా రాష్ట్ర పరిశీలకులు రాథోడ్,సురేందర్ జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వేణు శర్మలు మాట్లాడుతూ ఎఫ్యన్ఎల్ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో కామారెడ్డి జిల్లాను ముందుకు వరుసలో ఉండేలా ఉపాధ్యాయులు అందరు కృషి చేయాలన్నారు.బెస్ లైన్,మిడ్ లైన్ ఫలితాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ యాప్ లో తీసుకొని హాజరు శాతం పెంచలన్నారు.వివిధ పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా బోధనను తెలుసుకొని,సులువైన పద్ధతులను ఉపాధ్యాయులకు తెలియజేశారు,విద్యార్థుల గైరాజరు,పాఠశాల సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెలలో జంభో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉంటుందని ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. మూడోవ తరగతి విద్యార్థులలో ఎఫ్.యల్.యస్ కార్యక్రమం పై దృష్టిపెట్టాలన్నారు. సమావేశంలో మధ్యాహ్నం భోజనం,టి.యల్.ఎం,లెస్సన్ ప్లాన్స్,మోడల్ లెస్సన్, చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శోభరాణి,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు,ఆర్పీలు రాములు, మహిపాల్,దర్శన్,సత్యనారాయణ,గంగాధర్ పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరిన కామారెడ్డి జిల్లా విద్యార్థులు జెండాఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి 30వరకు శ్రీహరికోట లో ఇస్రో సందర్శనకు 50 మంది విద్యార్థి నులు,30 మంది ఉపాధ్యాయు లకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వడం జరి గింది.గత నెలలో జిల్లా స్థాయిలో టాలె ంట్ టెస్ట్ నిర్వహించి, విద్యార్థినులను ఎంపిక చేయడం జరిగింది. ఇస్రో టూర్ ను బుధవారం అనగా తేదీ 28న సాయత్రం 4 గంటలకు జాయి ంట్ కలెక్టర్ విక్టర్ జెండా ఊపి విహార యాత్ర ను పంపడం జరిగిం ది.ఈ విహార యాత్ర ఇస్రో సందర్శన ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందును అని విహార యాత్ర ఇంచార్జ్ జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి తెలిపారు.కలెక్టర్ ప్రత్యేక చొరవ తో మన జిల్లా నుండి ఇలా విహార యాత్రకి తీసుకెళ్లడం , జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అదృష్టం అని జిల్లా విద్యా అధికారి రాజు పేర్కొనడం జరిగింది.ఈ విహార యాత్రలో ఇస్రో మరియు విజయవాడ లో సైన్స్ మ్యూజియం ను తిలకి స్తారని వారు తెలిపారు.

## పొలం లో కలుపు తీసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**సూర్య బాల్కొండ**

తెలంగాణ మోడల్ స్కూల్ బాల్కొండ లోని 9 వ తరగతి విద్యార్థులు వొకేషనల్ ఎడ్యుకేషన్ (అగ్రికల్చర్) లో భాగంగా పొలం లో కలుపు తీయించారు అదే విధంగా పొలం లో వచ్చే రోగాలు మరియు కలుపు నివారణల గురించి పిల్లలకు వొకేషనల్ ట్రైనర్ ఆశం ప్రేక్షణ వివరించి చెప్పినారు పిల్లలతో పాటు వారికి కలుపు ఎలా తియ్యాలో నేర్పించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయురాలు కౌముది,పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషన్ డే

**సూర్య ఇందూర్**




ప్రైవేట్ ఎలక్ట్రికల్ వైర్ మెన్ అసోసియేషన్ సంఘంలో ఎలక్ట్రిషన్ డే ని ఘనంగా నిర్వహించారు. థామస్ ఆల్వా ఏడిసన్ 1886లో జనవరి 27 బల్బు కనుగొన్నరు.జనవరి 27న ప్రతి సంవత్సరం ఎలక్ట్రిషన్ దినముగా ఎలక్ట్రిషన్ లందరూ జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వైశాక్షి సంతోష్, అధ్యక్షులు సలీం ,టౌన్ అధ్యక్షులు రమేష్ఛ,వన నిర్మాణ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు వేణు రజాక్ అజీమ్ సంతోష్ ఫెరోజ్ సజిల్ ఎలక్ట్రిషన్ సోదరులు పాల్గొన్నారు

## బరాబర్ ప్రేమిస్తా సినిమాను ఆదరించండి

**- సినిమా డైరెక్టర్ సంపత్ రుద్ర**

**సూర్య ఇందూర్**




బరాబర్ ప్రేమిస్తా సినిమాను ఆదరించండి అని సినిమా డైరెక్టర్ సంపత్ రుద్ర అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో బరాబర్ ప్రేమిస్తా సినిమా టీం డైరెక్టర్ సంపత్ రుద్ర, హీరో చంద్రహాస్, హీరోయిన్ మేఘన ముఖర్జీ, ఇంద్రకరణ్ లు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ..ఇదివరకు వచ్చిన ప్రేమ కథలకు భిన్నంగా అన్ని ఎమోషన్లతో కూడిన అందమైన ప్రేమ కథ చిత్రాన్ని నిర్మించి త్వరలో తమ చిత్రం విడుదలై ప్రేక్షకుల ముందుకు రానుందని కావున తమ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ చిత్రం పూర్తిగా దాదాపు తెలంగాణలోని ముఖ్యమైన జిల్లాలలో ఆయన వివరించారు. ఇదే బ్యానర్ పైన తమ తదుపరి చిత్రం కూడా ఉంటుందని ఆ చిత్రం దాదాపు 40 శాతం వరకు నిజామాబాద్ జిల్లాలో ని అందమైన లోకేషన్లను ఎంపిక చేసుకుని రాబోయే తమ చిత్రానికి రూపకల్పన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. బరాబర్ ప్రేమిస్తా చిత్రంలో యువతకు మంచి మెసేజ్ ఇచ్చే విధంగా సినిమాను నిర్మించామన్నారు. సినిమాను తెలంగాణలో తీయడం జరిగిందన్నారు. తాను నెక్స్ట్ నిర్మించే సినిమాను నిజామాబాద్ లో చేసే ప్రయత్నం చేస్తామన్నారు. సి సి క్రియేషన్స్ లో నిర్మించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని కోరారు.

## రూరల్ ప్రజలకు ఆపదలో అండగా

**-2 వేల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలు అనారోగ్యం పాలై హాస్పిటల్లలో చికిత్స పొందే సమయంలో డబ్బుల కోసం ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముందువరుసలో ఉన్నారు. బుధవారం కంటేశ్వర్ బైపాస్?లో గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్?కు సంబంధించిన 2 వేల దరఖాస్తుల పై ఎమ్మెల్యే భూపతి రెడ్డి సంతకాలు చేశారు.నియోజకవర్గంలో ఆర్థికంగా బలహీన వర్గాలు అధికంగా ఉన్న కారణంగా, వారు అనారోగ్యం కారణంగా ఆస్పత్రులలో చికిత్స సమయంలో అవసరమైన ఖర్చులను భరించలేకపోతున్నారని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం పేరు మీద సీఎం రిలీఫ్ ఫండ్ అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజలను దేవుళ్లుగా భావించి సేవ చేయడమే తన ధ్యేయమని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవ ంతం చేయాలని, మండలంలోని భాగిర్తి పల్లి గ్రామ సర్పంచ్ గంగయ్యగారి నర్సింలు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి పనులను ఆయన పరిశీలించారు.